రాజమహేంద్రవరం

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

దేవీచౌక్: అత్యవసర మరమ్మతుల నిమిత్తం శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.30 నుంచి 9.30 గంటల వరకు ఇన్నీసుపేట, తాడితోట, బైపాస్ రోడ్డు, రెల్లిపేట, ఆంధ్రానగర్, వీరభద్రనగర్, ఆవరోడ్డు, జీవీ నగర్, తూర్పు రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

కార్పొరేషన్ ఎన్నికలకు ఏర్పాట్లు

టి.నగర్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం కార్పొరేషన్ ఎన్నికలకు యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. శుక్రవారం కమిషనర్ రాహుల్ మీనా ఆధ్వర్యంలో ఎస్‌కేవీటీ కళాశాలలో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్‌లు, రిసెప్షన్ సెంటర్, ఓట్ల లెక్కింపు కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాల్సి ఉందన్నారు. అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, ఎస్ఈ రీటా, సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి, ఎంహెచ్‌వో వినూత్న, ఈఈలు మదర్షా ఆలీ, మాధవి తదితరులు పాల్గొన్నారు.


చిత్రలేఖనంతో మేధో వికాసం

'ఈనాడు ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం బొమ్మూరులోని జీపీఆర్ ఉన్నత పాఠశాల, ప్రతిభ పాఠశాలల్లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శుక్రవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జీపీఆర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి పోటీలు దోహదపడయన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ఇటువంటి ప్రతిభా పోటీల్లో పాల్గొనడం ద్వారా మేధోవికాసం దోహదపడుతుందని తెలిపారు. పోటీలకు న్యాయనిర్ణేతగా జి.స్వామి వ్యవహరించారు. సీహెచ్ సారిక దుర్గాసాయి(7వ తరగతి), బి.లాస్యశ్రీసాయి(7వ తరగతి), జి.నోమిత శరణి(8వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. అనంతరం ఈనాడు-ఈటీవీ సమకూర్చిన బహుమతులను విజేతలకు అందజేశారు.



విజేతలతో జీపీఆర్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నరసింహారెడ్డి



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ప్రతిభ స్కూల్‌లో

ప్రతిభ స్కూల్‌లో శుక్రవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పి.యాహ్మోయ్(8వ తరగతి), ఆద్యా రిపుంజయ్(9వ తరగతి), బి.వినయ్(9వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ఈనాడు-ఈటీవీ సమకూర్చిన బహుమతులను ప్రిన్సిపల్ యల్లా వినయ కీర్తి, ఇతర అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఎన్.గాయత్రి పోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు.



విద్యార్థులతో ప్రతిభ స్కూల్ ప్రిన్సిపల్ వినయ కీర్తి



చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

ఎన్నికల్లో విజయపతాకం ఎగురవేస్తాం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి

టి.నగర్: రాజమహేంద్రవరం మున్సిపల్ ఎన్నికల్లో కూటమి గెలుపు ఖాయమని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వార్డు రిజర్వేషన్లు ప్రకటించిన నేపథ్యంలో అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచార కార్యక్రమాల వరకూ అన్ని అంశాల్లో ఇప్పటికే కసరత్తు ప్రారంభించామన్నారు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు 9,700 మందితో నిర్వహించిన సర్వేలో కూటమి ప్రభుత్వ పనితీరుపై 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఒక్కో డివిజన్‌లో 200 మందిని ఎంపిక చేసి సర్వే నిర్వహించారన్నారు. గత సార్వత్రిక ఎన్నికల ముందు మహిళలు బ్లేడ్ బ్యాచ్‌లు, గంజాయి, అల్లరిమూకలు, రౌడీయిజం వంటి ప్రధాన సమస్యలుగా ప్రజలు ప్రస్తావించారన్నారు. ప్రధానంగా 47, 48, 49 డివిజన్లలో అక్రమ మద్యం విక్రయాల వల్ల కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. కూటమి అధికారం చేపట్టాక వాటిని పూర్తిగా అరికట్టామన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

అస్తవ్యస్తంగా క్లాప్ వాహనాల నిర్వహణ : సీపీఎం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: నగరంలో ఇంటింటికీ వెళ్లి తడి, పొడి చెత్తను సేకరించే క్లాప్ వాహనాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని సీపీఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ విమర్శించారు. శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలో మొత్తం 72 వాహనాలు ఉండగా సంబంధిత గుత్తేదారుడు మరమ్మతులు చేయించకపోవడంతో 12 వాహనాలు నిలిచిపోయాయన్నారు. మిగిలిన 60 వాహనాలకు పదిరోజులుగా గ్యాస్ నింపకపోవడంతో అవి కూడా రోడ్లపైకి రావడంలేదని, దీంతో ఇంటింటికీ చెత్త సేకరణ నిలిచిపోయి నగరంలో చెత్తకుప్పలు పేరుకుపోతున్నాయన్నారు. కాంట్రాక్టర్‌కు నగరపాలక సంస్థ సుమారు రూ.4.5 కోట్లు బకాయి ఉన్నట్లు చెబుతున్నారన్నారు. పవన్, ఎస్.ఎస్.మూర్తి, రామకృష్ణ, పూర్ణిమరాజు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

కాలువలోకి ఒరిగిన బస్సు



నగరంలో ప్రధాన రహదారుల్లో ఒకటైన రైల్వేస్టేషన్ రోడ్డులో తెరిచి ఉన్న పలకలు ప్రమాదకరంగా మారాయి. శుక్రవారం మధ్యాహ్నం రైల్వే స్టేషన్ వైపుగా వెళ్తున్న బస్సు అదుపుతప్పి కాలువలోకి ఒరిగిపోయింది. ఇక్కడ డ్రైనేజీ నిర్మాణ పనులు సాగుతున్నాయి. నిర్మాణాలు పూర్తయ్యే వరకు హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

ప్రజా నాయకుడు ఏబీ నాగేశ్వరరావు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: ప్రజల కోసమే జీవితాంతం పరితపించిన నాయకుడు ఏబీ నాగేశ్వరరావు అని పలువురు కొనియాడారు. సీతంపేట గ్రంథాలయంలో శుక్రవారం డాక్టర్ ఏబీ నాగేశ్వరరావు మెమోరియల్ ఎడ్యుకేషన్ సెంటర్, కృతి - శృతి సంగీత, సాహిత్య నృత్య నాటక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏబీ సంస్మరణ సభ నిర్వహించారు. కార్యక్రమ నిర్వాహకుడు కృష్ణదత్తాత్రేయ శర్మ నిర్వహణలో జరిగిన సభలో అమలాపురానికి చెందిన ముషిణి రామకృష్ణారావు, పి.వి.ఎస్.కృష్ణారావు, డాక్టర్ రమేష్ హాజరై నాగేశ్వరరావు చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. స్పెషల్ బ్రాంచి ఎస్సై ఎస్.కె.ఫజుల్ రెహమాన్, డాక్టర్ అనసూరి ప్రియాంక తదితరులు సత్కరించారు.

వనసమారాధన తేదీ మార్పు

వి.ఎల్.పురం: రాజమహేంద్రవరం శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 15న నిర్వహించనున్న కార్తిక వనసమారాధన, ఉచిత వివాహ పరిచయ వేదిక కార్యక్రమాలను ఎన్నికల కోడ్ నేపథ్యంలో జనవరి 10న నిర్వహించాలని ఆ సంఘ నాయకులు నిర్ణయించారు. శెట్టిబలిజ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం శుక్రవారం నగరంలోని ఒక హోటల్ సమావేశమందిరంలో జరిగింది. ఆ సంఘ అధ్యక్షుడు మట్టపర్తి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. నగరంలో శెట్టిబలిజ వర్గీయులు ఎక్కువగా ఉన్న పేటల్లో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు జనవరి 10న జరిగే వనభోజన, వివాహ పరిచయ కార్యక్రమాల వేదికపై ముఖ్యఅతిథుల చేతుల మీదుగా బహుమతులు అందించాలని తీర్మానించారు.

'ప్రిజన్ స్మార్ట్'తో మానసిక ప్రశాంతత

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): ప్రిజన్ స్మార్ట్ కార్యక్రమంతో ఖైదీల్లో మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథం పెరుగుతాయని రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం కేంద్ర కారాగారంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎనిమిది రోజులపాటు జరిగిన ప్రిజన్ స్మార్ట్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ శిక్షకుడు నీలం వెంకట శ్రీనివాసరావు 95 మంది ఖైదీలకు ధ్యానం, శ్వాస సంబంధిత ప్రక్రియ, ఒత్తిడి నిర్వహణ, కోపాన్ని నియంత్రించుకోవడం, భావోద్వేగ సమతుల్యత, సానుకూల ఆలోచనలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సహకారం మరువలేనిదని జైలు అధికారులు కొనియాడారు. ముగింపు సందర్భంగా ప్రశంసాపత్రాన్ని ఫౌండేషన్ ప్రతినిధులకు అందజేశారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: నగరంలోని జాంపేట సిరి మిల్క్ డెయిరీ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతిచెంది ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీకి తరలించారు. మృతుడికి సుమారు 45 ఏళ్ల వయసు ఉంటుందని, చేతిపై శంకర్ అనే పచ్చబొట్టు ఉందని తెలిపారు.

CHANGE OF NAME

I, **ARIBOYINA VENKATA SATYANARAYANA,** S/o Ariboyina Veera Swamy (Late), D.No.48-3-1, Near Shadi Khana, Rajendranagar, Rajamahendravaram Urban-533101, I have changed my Name from **ANIBOYINA VENKATA SATYA NARAYANA** (Old Name) to **ARIBOYINA VENKATA SATYANARAYANA** (New Name) henceforth I am being called **ARIBOYINA VENKATA SATYANARAYANA,** S/o ARIBOYINA VEERA SWAMY for all Purposes.

నగర పాలక సంస్థ :: రాజమహేంద్రవరం

పత్రికా ప్రకటన

Roc No. 4240/2022-G1. Dt.05-11-2026.

AP బిల్డింగ్ రూల్స్-2017 (సవరించబడిన) నియమం 167 మరియు 168 కింద అందించబడిన అధికారం ప్రకారం, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్‌తో సహా పట్టణ స్థానిక సంస్థలు రోడ్డు విస్తరణ వంటి ప్రజా ప్రయోజనాల కోసం ఏదైనా ప్రైవేట్ భూమిని స్వాధీనం చేసుకోవడానికి ప్రత్యామ్నాయంగా అభివృద్ధి హక్కుల బదిలీని (TDR) ఉపయోగించుకుంటున్నాయి.

దిగువ జాబితా చేయబడిన TDRలు వివిధ రహదారుల కోసం / కొత్త రహదారి కోసం / రహదారి విస్తరణ కోసం / పబ్లిక్ పర్పస్ కోసం TDR బాండ్లను జారీ చేయాలని ప్రతిపాదించబడింది.

SL. NO	NAME OF THE LAND OWNER (SRI/SMT)	TDR APPLICATION NO.	D.NO/ T.S NO/ R.S NO	RDP PROPERTY NO.	NAME OF THE VILLAGE	DOOR NO.	EXTENT OF THE SITE AFFECTED/ REQUIRED IN SQ.MTS
Road Widening of East Railway Station road from Kabela to East Railway Station Parking Stand (Stretch-II & III) to a width of 80'-0"							
1	Smt. CHALUMURU ANURADHA	018380	TS NO: 459/6	East - 13P	HUKUMPETA	3-13-50	123.48
2	Smt. CHALUMURU ANURADHA	018379	TS NO: 459/6	West - 13P	HUKUMPETA	3-13-50	41.04
3	Sri CHALUMURI HARI KRISHNA TULASI MOHAN RAO	018700	TS NO: 459/7	West - 13P	HUKUMPETA	3-13-50	218.83
4	Sri PALIKA SRINIVASARAO	08373	TS NO: 453	West - 1	HUKUMPETA	NA	73.56
5	Sri PALIKA SRINIVASARAO	018372	TS NO: 459/9	West-16P	HUKUMPETA	3-15-1	118.95
6	Sri PALIKA SRINIVASARAO	018371	TS NO: 459/9	West - 16P	HUKUMPETA	3-15-1	25.21
7	Sri PILLI VENKATESH	018325	T.S.NO. 454P	EAST-1	HUKUMPETA	3-16-20	224.24
8	Sri KONDA SIVA KALI PRASAD	018324	T.S.NO. 1099/1B	EAST-21	HUKUMPETA	NA	184.49
9	Smt. GEDA SAI GEETHA	018694	TS NO: 442/8	WEST-9(2)	HUKUMPETA	NA	61.86
10	Sri GEDA BHASKAR RAO	018693	TS NO: 442/8	WEST-9(3)	HUKUMPETA	NA	23.15
11	Smt. BOLLA JAYA KUMARI	018695	TS NO: 442/8	WEST-9(4)	HUKUMPETA	NA	31.27
12	Sri RAJESH KUMAR JAIN	018704	TS NO: 442/10	WEST-5	HUKUMPETA	NA	56.67
13	Sri KAKARAPALLI GANGADHARAM	018692	TS NO: 445/2 Part	WEST-17	HUKUMPETA	NA	37.38
Road Widening of Gadalamma Puntha Road from National Highway-216A to Tulip Apartments Site (Stretch-I) to a width of 80'-0"							
14	Sri Rakurthi Satyanarayana	013374	TS NO: 369/2B Part	SOUTH-3A	GADALAMMA NAGAR	NA	44.32
15	Sri Rakurthi Venkateswararao	013341	TS NO: 369/2B Part	SOUTH-3B	GADALAMMA NAGAR	NA	43.32
16	Sri Rakurthi Narasimhamurthy	013375	TS NO: 369/2B Part	SOUTH-3C	GADALAMMA NAGAR	NA	42.59

అందువలన పై పేర్కొన్న 16 **టిడిఆర్ బాండ్ల** జారీ చేయు విషయమై రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయము నుండి ఈ ప్రకటన జారీ చేయబడిన తేదీ నుండి 07 రోజులలోపు తమ అభ్యంతరాలు / సూచనలు ఏమైనా ఉంటే లిఖితపూర్వకంగా సమర్పించాలని సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది మరియు పైన పేర్కొన్న టిడిఆర్ బాండ్ల జారీ ప్రక్రియ నిబంధనల ప్రకారం చేయబడుతుంది.

కమిషనర్, నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం.

ఈ-వ్యర్థాలు తగ్గిద్దాం..

దేవీచౌక్, న్యూస్‌టుడే: పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా రీసైక్లింగ్ కేంద్రాలకు అప్పగించాలని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు సూచించారు. శుక్రవారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, కంప్యూటర్ సైన్స్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో రెడ్యూస్ ఈ వేస్ట్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాలలోని దెబ్బతిన్న కంప్యూటర్లు, కీ బోర్డులు, బ్యాటరీలు, మొబైల్ ఫోన్లను సేకరించారు. అధ్యాపకులు ఎం.వసంత లక్ష్మి, డాక్టర్ పి.సురేఖ, వి.గోపాలకృష్ణ, పి.నరసింగరావు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయం : గోకవరం బస్టాండు దగ్గర, BSNL సంచార్ భవన్ ఎదురుగా, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా-533104

అనుబంధం - 16

ఇ-వేలం అమ్మకం నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002, క్రింద బ్యాంకునకు తనఖా చేసిన చరా & స్థిరాస్తుల అమ్మకము)

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, రాజమండ్రి యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు **SARFAESI** చట్టం యొక్క సెక్షన్ 13(4) ప్రకారం ఈ క్రింది ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలను వసూలు చేయడానికి క్రింద పేర్కొన్న సందర్భాలలో ఛార్జ్ చేయబడిన ఆస్తి/ల యొక్క ఇ-వేలం **(SARFAESI చట్టం, 2002 ప్రకారం) "ఎక్కడ ఉందో అలాగే ఉన్నది"** మరియు **"ఏది ఉన్నదో అదే విధంగా"** పద్ధతిలో **తేది.09-12-2026** విక్రయించబడుతుందని మరియు ఇక్కడ పేర్కొన్న నిబంధనలు మరియు షరతులపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజానీకమునకు తెలియజేయబడింది. ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు), బకాయి మొత్తం, స్థిరాస్తి వివరములు మరియు ఋణభారములు, స్వాధీనత విధానం, రిజర్వు ధర మరియు ధరావత్తు మొదలగు వివరములు దిగువ తెలుపబడినవి.

మెయిన్ బ్రాంచ్, డి.నెం.20-23-8, రాజమండ్రి-533104, ఫోన్ నెం. : 0883-2475691

ఋణగ్రహీత పేరు : మెస్సర్స్ హారిక మినరల్స్, ప్రొప్రయిటర్ : **శ్రీ వాసిరెడ్డి కృష్ణ, తండ్రి : రామకృష్ణ,** డి.నెం.: 86-26-10/4, వి.ఎల్.పురం, రాజమండ్రి

బకాయి మొత్తం : CASH CREDIT / OD లోన్ ఖాతా నెం.50 కు చెంది రూ.1,64,26,917/- (అక్షరాల ఒక కోటి అరవై నాలుగు లక్షల ఇరవై ఆరు వేల తొమ్మిది వందల పదిహేడు రూపాయలు మాత్రమే) మరియు **MORTLN లోన్ ఖాతా నెం.11672 కు చెంది రూ.18,62,989/- (అక్షరాల పద్దెనిమిది లక్షల అరవై రెండు వేల తొమ్మిది వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మొత్తం బకాయి తేది.31-10-2024 నాటికి రూ.1,82,89,906/- (అక్షరాల ఒక కోటి ఎనభై రెండు లక్షల ఎనభై తొమ్మిది వేల తొమ్మిది వందల ఆరు రూపాయలు మాత్రమే)** మరియు **తేది.01-11-2024** నుండి జమకూడు భవిష్య వడ్డీ, అయిన ఖర్చులు, ఛార్జీలు, కాస్ట్స్ మొదలగు వాటితో సహా కలిపి చెల్లించవలెను.

బ్రాంచ్ పేరు మరియు చిరునామా, సెక్యూర్డ్ క్రెడిటార్: ది ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, ఆర్యాపురం, రాజమండ్రి.

స్థిరాస్తుల వివరములు : ఆస్తి నెం.1 : శ్రీ వాసిరెడ్డి కృష్ణ, తండ్రి : రామకృష్ణ గారు యజమానిగా గల ఆస్తి యొక్క వివరములు : డాక్యుమెంట్ ప్రకారం గల షెడ్యూలు : రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం.: 206/2001, తేదీ.20-01-2001 ప్రకారం : తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధి, రాజమండ్రి, రాజమండ్రి మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, ఆర్.యస్.నెం: 310, ప్రస్తుత ఆర్.యస్.నెం: 285/2 లోని వాసిరెడ్డి కృష్ణ తండ్రి : రామకృష్ణ గారికి చెందిన ఎ.2.10 సెంట్లు విస్తీర్ణంలో 0.50 సెంట్లు మరియు అదే ఆర్.యస్.నంబర్‌లో భూమి, తూర్పు వైపున మరియు ప్లాట్ నంబర్: 32లో 33.56 చదరపు గజాల విస్తీర్ణంలో, ప్లాట్ నంబర్: 33లో 213 చదరపు గజాల విస్తీర్ణంలో మరియు పశ్చిమ వైపున 54.44 చదరపు గజాల విస్తీర్ణంలో ప్లాట్ నంబర్ : 34, మొత్తం 301.33 చదరపు గజాల విస్తీర్ణంలో, డోర్ నంబర్: 86-26-15/6కె ఉన్న స్థలం, **హద్దులు: తూర్పు:** వాసిరెడ్డి రాంబాబు గారికి చెందిన కాంపౌండ్ వాల్-48.0 అ.లు, **దక్షిణం:** నాళం వీరస్వామి మరియు ఇతరులకు చెందిన స్థలం-56.6 అడుగులు, **పడమర:** కందుల హిమగిరి కుమారి గారికి చెందిన ఇంటి స్థలం-48.0 అడుగులు, **ఉత్తరం:** రోడ్డు -56.6 అడుగులు.

పైన పేర్కొన్న సరిహద్దులలో 301.33 చదరపు గజాల స్థలం ఉంది, దీనిలో అవిభాజ్యపు మరియు అనిర్ధష్టపు విస్తీర్ణం 150.67 చదరపు గజాల ½ వాటా స్థలం అన్ని సౌలభ్య హక్కులతో కలదు.

గ్రౌండ్ ఫ్లోర్ శ్రీ వాసిరెడ్డి కృష్ణ గారికి చెందినది.

"ఎ" షెడ్యూలు : తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్ పరిమితి, రాజమండ్రి, రాజమండ్రి మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, ఆర్.యస్.నెం: 310, ప్రస్తుత ఆర్.యస్.నెం: 285/2 లోని ఎ.2.10 సెంట్లు విస్తీర్ణంలో 0.50 సెంట్లు మరియు అదే ఆర్.యస్.నంబర్‌లో భూమి, తూర్పు వైపున మరియు ప్లాట్ నంబర్: 32లో 33.56 చదరపు గజాల విస్తీర్ణంలో, ప్లాట్ నంబర్: 33 లో 213 చదరపు గజాల విస్తీర్ణంలో మరియు పశ్చిమ వైపున 54.44 చదరపు గజాల విస్తీర్ణంలో ప్లాట్ నంబర్: 34, మొత్తం 301.33 చదరపు గజాల విస్తీర్ణంలో, డోర్ నంబర్: 86-26-15/6కె ఉన్న స్థలం, **హద్దులు: తూర్పు:** వాసిరెడ్డి రాంబాబు గారికి చెందిన కాంపౌండ్ వాల్-48.0 అ.లు, **దక్షిణం:** నాళం వీరస్వామి మరియు ఇతరులకు చెందిన స్థలం-56.6 అడుగులు, **పడమర:** కందుల హిమగిరి కుమారి గారికి చెందిన ఇంటి స్థలం-48.0 అడుగులు, **ఉత్తరం:** రోడ్డు-56.6 అడుగులు.

పైన పేర్కొన్న సరిహద్దులలో 301.33 చదరపు గజాల స్థలం ఉంది, దీనిలో అవిభాజ్యపు మరియు అనిర్ధష్టపు ½ వాటా విస్తీర్ణం 150.67 చదరపు గజాల స్థలం అన్ని సౌలభ్య హక్కులతో కలదు.

"బి" షెడ్యూలు: పైన పేర్కొనబడిన షెడ్యూలు ఆస్తి లో నిర్మల నిలయం పేరుతో నిర్మించిన భవనము (గ్రౌండ్ + 3 అంతస్తులు) లో తూర్పు వైపున డోర్ నెం.86-26-15/6కె తో క్రింద, మొదటి, రెండవ, మూడు అంతస్తులతో పడమర వైపు భాగముగా గల భవనము క్రింది, 1వ అంతస్తు + 2వ అంతస్తు, 3వ అంతస్తులతో క్రింది అంతస్తులోని 920 చ.అ.లు ఫ్లింత్ ఏరియా ఒకొక్కటి కలిగి ఉన్న భవనమునకు **హద్దులు: తూర్పు:** ఈ ఫ్లాటు మరియు వాసిరెడ్డి నిహారిక @ హారిక గారికి చెందిన ఫ్లాటుకి గల ఉమ్మడి గోడ కొంతమేర మరియు ఇతర ఉమ్మడి మెట్లు కొంతమేర, **దక్షిణం:** నాళం వీరస్వామి మరియు ఇతరులకు చెందిన స్థలము, **పడమర:** కందుల హిమగిరి కుమారి గారికి చెందిన ఇంటి స్థలము, **ఉత్తరం:** రోడ్డు.

"ఎ" షెడ్యూలు ఉమ్మడి హక్కుతో 150.67 చ.గ.లు మరియు "బి" షెడ్యూలు ఫ్లాటుతోపాటు తలుపులు మరియు ద్వార బంధములు మొదలగునవి అన్ని యీజిమెంట్ హక్కులతో సహా.

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసిన మేరకు ఎన్‌కంబరెన్స్‌ల వివరములు : -- ఏమి లేవు--

రిజర్వు ధర : రూ.48,00,000/- ఇ.ఎం.డి. (బయానా) : రూ.4,80,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

ఆస్తి నెం.2 : శ్రీ వాసిరెడ్డి కృష్ణ, తండ్రి : రామకృష్ణ గారు యజమానిగా గల ఆస్తి యొక్క వివరములు : డాక్యుమెంట్ ప్రకారం గల షెడ్యూలు : రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం.: 206/2001, తేదీ.20-01-2001 ప్రకారం : తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధి, రాజమండ్రి, రాజమండ్రి మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, ఆర్.యస్.నెం: 310, ప్రస్తుత ఆర్.యస్.నెం: 285/2 లోని వాసిరెడ్డి కృష్ణ తండ్రి : రామకృష్ణ గారికి చెందిన ఎ.2.10 సెంట్లు విస్తీర్ణంలో 0.50 సెంట్లు మరియు అదే ఆర్.యస్.నంబర్‌లో భూమి, తూర్పు వైపున మరియు ప్లాట్ నంబర్: 32లో 33.56 చదరపు గజాల విస్తీర్ణంలో, ప్లాట్ నంబర్: 33లో 213 చదరపు గజాల విస్తీర్ణంలో మరియు పశ్చిమ వైపున 54.44 చదరపు గజాల విస్తీర్ణంలో ప్లాట్ నంబర్ : 34, మొత్తం 301.33 చదరపు గజాల విస్తీర్ణంలో, డోర్ నంబర్: 86-26-15/6కె ఉన్న స్థలం, **హద్దులు: తూర్పు:** వాసిరెడ్డి రాంబాబు గారికి చెందిన కాంపౌండ్ వాల్-48.0 అ.లు, **దక్షిణం:** నాళం వీరస్వామి మరియు ఇతరులకు చెందిన స్థలం-56.6 అడుగులు, **పడమర:** కందుల హిమగిరి కుమారి గారికి చెందిన ఇంటి స్థలం-48.0 అడుగులు, **ఉత్తరం:** రోడ్డు -56.6 అడుగులు.

పైన పేర్కొన్న సరిహద్దులలో 301.33 చదరపు గజాల స్థలం ఉంది, దీనిలో అవిభాజ్యపు మరియు అనిర్ధష్టపు విస్తీర్ణం 150.67 చదరపు గజాల ½ వాటా స్థలం అన్ని సౌలభ్య హక్కులతో కలదు.

రెండవ అంతస్తు శ్రీ వాసిరెడ్డి కృష్ణకు చెందినది. "ఎ" షెడ్యూల్: తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, రాజమండ్రి, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ఆర్.యస్.నెం:310, ప్రస్తుత ఆర్.యస్.నెం: 285/2 లో గల ఎ.2.10 సెంట్ల విస్తీర్ణంలో, ఎ.0.50 సెంట్ల విస్తీర్ణం మరియు అదే ఆర్.యస్.నెంబర్‌లో ఉన్న భూమి, తూర్పు వైపు లేఅవుట్ ప్లాన్ లోని ప్లాట్ నెం:32 లో 33.56 చదరపు గజాలు, ప్లాట్ నెం:33 లో 213 చదరపు గజాలు, మరియు పశ్చిమ వైపు ప్లాట్ నెం:34 లో 54.44 చదరపు గజాలు, మొత్తం 301.33 చదరపు గజాల స్థలం, డోర్ నెం:86-26-15/6కె కలిగి ఉన్న ప్రదేశం, **హద్దులు : తూర్పు:** వాసిరెడ్డి రాంబాబుకు చెందిన కాంపౌండ్ వాల్-48.0 అడుగులు, **దక్షిణం:** నాళం వీరస్వామి మరియు ఇతరులకు చెందిన స్థలం-56.6 అడుగులు, **పడమర:** కందుల హిమగిరి కుమారికి చెందిన ఇంటి స్థలం-48.0 అడుగులు, **ఉత్తరం:** రోడ్డు -56.6 అడుగులు.

పై సరిహద్దులలో, 301.33 చదరపు గజాల మొత్తం విస్తీర్ణంలో, అవిభక్త మరియు అనిర్దిష్టపు ¼ వాటా 150.67 చదరపు గజాల స్థలం, అన్ని సులభత్వ హక్కులతో సహా.

"బి" షెడ్యూల్: పైన పేర్కొన్న "ఎ" షెడ్యూల్ ఆస్తిలో, "నిర్మల నిలయం" (గ్రౌండ్ + 3 అంతస్తులు) పేరుతో భవనం నిర్మించబడింది, ఇందులో తూర్పు వైపున ఉన్న భవనం డోర్ నెం:86-26-15/6కె లో గ్రౌండ్, మొదటి, రెండవ, మూడవ అంతస్తులు ఉన్నాయి. ఇందులో పశ్చిమ వైపున భవనంలో గ్రౌండ్ + 1వ అంతస్తు + 2వ అంతస్తు, 3వ అంతస్తులో రెండవ అంతస్తు 920 చదరపు అడుగుల ఫ్లింత్ ఏరియా (సాధారణ ప్రాంతాలతో సహా) గలఆస్తినకు **హద్దులు : తూర్పు:** ఈ ఫ్లాట్‌కు మరియు వాసిరెడ్డి కృష్ణకు చెందిన ఫ్లాట్‌కు మధ్య ఉమ్మడి గోడ కొంత విస్తీర్ణం, మరియు ఓపెన్ టు స్కై కొంత విస్తీర్ణం మరియు ఉమ్మడి మెట్లు ఇతర విస్తీర్ణం, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఉమ్మడి కారిడార్.

"ఎ" షెడ్యూల్‌లో 37.66 చదరపు గజాల ఉమ్మడి హక్కు మరియు "బి" షెడ్యూల్ ఫ్లాట్, తలుపులు, ద్వారాలతో సహా, అన్ని సులభత్వ హక్కులతో

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసిన మేరకు ఎన్‌కంబరెన్స్‌ల వివరములు : -- ఏమి లేవు--

రిజర్వు ధర : రూ.45,00,000/- ఇ.ఎం.డి. (బయానా) : రూ.4,50,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

ఆస్తి నెం.3 : మూడవ అంతస్తు శ్రీ వాసిరెడ్డి కృష్ణకు చెందినది.

శ్రీ వాసిరెడ్డి కృష్ణ, తండ్రి : రామకృష్ణ గారు యజమానిగా గల ఆస్తి యొక్క వివరములు : డాక్యుమెంట్ ప్రకారం గల షెడ్యూలు : రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం.: 206/2001, తేదీ.20-01-2001 ప్రకారం : తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధి, రాజమండ్రి, రాజమండ్రి మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, ఆర్.యస్.నెం: 310, ప్రస్తుత ఆర్.యస్.నెం: 285/2 లోని వాసిరెడ్డి కృష్ణ తండ్రి : రామకృష్ణ గారికి చెందిన ఎ.2.10 సెంట్లు విస్తీర్ణంలో 0.50 సెంట్లు మరియు అదే ఆర్.యస్.నంబర్‌లో భూమి, తూర్పు వైపున మరియు ప్లాట్ నంబర్: 32లో 33.56 చదరపు గజాల విస్తీర్ణంలో, ప్లాట్ నంబర్: 33లో 213 చదరపు గజాల విస్తీర్ణంలో మరియు పశ్చిమ వైపున 54.44 చదరపు గజాల విస్తీర్ణంలో ప్లాట్ నంబర్ : 34, మొత్తం 301.33 చదరపు గజాల విస్తీర్ణంలో, డోర్ నంబర్: 86-26-15/6కె ఉన్న స్థలం, **హద్దులు: తూర్పు:** వాసిరెడ్డి రాంబాబు గారికి చెందిన కాంపౌండ్ వాల్-48.0 అ.లు, **దక్షిణం:** నాళం వీరస్వామి మరియు ఇతరులకు చెందిన స్థలం-56.6 అడుగులు, **పడమర:** కందుల హిమగిరి కుమారి గారికి చెందిన ఇంటి స్థలం-48.0 అడుగులు, **ఉత్తరం:** రోడ్డు -56.6 అడుగులు.

పైన పేర్కొన్న సరిహద్దులలో 301.33 చదరపు గజాల స్థలం ఉంది, దీనిలో అవిభాజ్యపు మరియు అనిర్ధష్టపు విస్తీర్ణం 150.67 చదరపు గజాల ½ వాటా స్థలం అన్ని సౌలభ్య హక్కులతో కలదు.

"ఎ" షెడ్యూల్: తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, రాజమండ్రి, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ఆర్.యస్.నెం:310, ప్రస్తుత ఆర్.యస్.నెం: 285/2 లో గల ఎ.2.10 సెంట్ల విస్తీర్ణంలో, ఎ.0.50 సెంట్ల విస్తీర్ణం మరియు అదే ఆర్.యస్.నెంబర్‌లో ఉన్న భూమి, తూర్పు వైపు లేఅవుట్ ప్లాన్ లోని ప్లాట్ నెం:32 లో 33.56 చదరపు గజాలు, ప్లాట్ నెం:33 లో 213 చదరపు గజాలు, మరియు పడమర వైపు ప్లాట్ నెం:34 లో 54.44 చదరపు గజాలు, మొత్తం 301.33 చదరపు గజాల స్థలం, డోర్ నెం:86-26-15/6కె కలిగి ఉన్న ప్రదేశం ఆస్తినకు **హద్దులు : తూర్పు :** వాసిరెడ్డి రాంబాబుకు చెందిన కాంపౌండ్ వాల్-48.0 అడుగులు, **దక్షిణం:** నాళం వీరస్వామి మరియు ఇతరులకు చెందిన స్థలం-56.6 అడుగులు, **పడమర:** కందుల హిమగిరి కుమారికి చెందిన ఇంటి స్థలం-48.0 అడుగులు, **ఉత్తరం:** రోడ్డు-56.6 అడుగులు.

పై సరిహద్దులలో, 301.33 చదరపు గజాల మొత్తం విస్తీర్ణంలో, అవిభక్త మరియు అనిర్దిష్టపు ¼ వాటా 150.67 చదరపు గజాల స్థలం, అన్ని సులభత్వ హక్కులతో సహా.

"బి" షెడ్యూల్ (మూడవ అంతస్తు) : పైన పేర్కొన్న "ఎ" షెడ్యూల్ ఆస్తిలో, "నిర్మల నిలయం" (గ్రౌండ్ + 3 అంతస్తులు) పేరుతో భవనం నిర్మించబడింది, ఇందులో తూర్పు వైపున ఉన్న భవనం డోర్ నెం:86-26-15/6కె లో గ్రౌండ్, మొదటి, రెండవ, మూడవ అంతస్తులు ఉన్నాయి. ఇందులో పశ్చిమ వైపున భవనంలో గ్రౌండ్ + 1వ అంతస్తు + 2వ అంతస్తు, 3వ అంతస్తులో మూడవ అంతస్తు 920 చదరపు అడుగుల ఫ్లింత్ ఏరియా (సాధారణ ప్రాంతాలతో సహా) గల ఆస్తినకు **హద్దులు : తూర్పు :** ఈ ఫ్లాట్‌కు మరియు వాసిరెడ్డి కృష్ణకు చెందిన ఫ్లాట్‌కు మధ్య ఉమ్మడి గోడ కొంత విస్తీర్ణం, మరియు ఓపెన్ టు స్కై కొంత విస్తీర్ణం మరియు ఉమ్మడి మెట్లు ఇతర విస్తీర్ణం, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఉమ్మడి కారిడార్.

"ఎ" షెడ్యూల్‌లో 37.66 చదరపు గజాల ఉమ్మడి హక్కు మరియు "బి" షెడ్యూల్ ఫ్లాట్, తలుపులు, ద్వారాలతో సహా, అన్ని సులభత్వ హక్కులతో.

నిర్మల నిలయం పడమర వైపున ఉన్న మొత్తం 4 ఫ్లాట్లు (గ్రౌండ్, 1వ అంతస్తు, 2వ అంతస్తు, 3వ అంతస్తు) 4x920 చదరపు అడుగుల ఫ్లింత్ ఏరియా కలిగి, 150.67 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్నాయి.

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసిన మేరకు ఎన్‌కంబరెన్స్‌ల వివరములు : -- ఏమి లేవు--

రిజర్వు ధర : రూ.40,00,000/- ఇ.ఎం.డి. (బయానా) : రూ.4,00,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

మొబైల్ నంబర్‌లలో సంప్రదించవలసిన వ్యక్తులు : 1) శ్రీ పందిరి వీర వెంకట కుమార్, తండ్రి : వీరభద్రరావు, అధీకృత అధికారి, ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ : ఆర్యాపురం, రాజమండ్రి, మొబైల్ నంబర్: 96422 22929, 2) శ్రీ టి.వేణుగోపాలరావు (అసోసియేట్, మెస్సర్స్ సూర్యాన్స్ అసోసియేట్స్, బ్యాంక్ ఆమోదించిన రిజల్యూషన్ ఏజెంట్లు), మొబైల్ : 70753 35636.

తాడితోట బ్రాంచ్, రాజమండ్రి-533104, ఫోన్ నెం. : 0883-2469654

ఋణగ్రహీత పేరు : శ్రీ గుణపర్తి దుర్గేష్, తండ్రి : వెంకటేశ్వర రావు, డి.నెం. 35-18-5, మంగళవారపుపేట, రాజమండ్రి, తూ.గో.జిల్లా, ఆం.ప్ర.-533101.

బకాయి మొత్తం : తేది.28.02.2026 నాటికి చెల్లించవలసిన బకాయి MORTLN A/C No: 6885 కు చెంది రూ.11,83,883/- (అక్షరాల పదకొండు లక్షల ఎనభై మూడు వేల ఎనిమిది వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే) మరియు **తేది.01.03.2026** నుండి జమకూడు తదుపరి వడ్డీ+ ఇతర ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.

బ్రాంచ్ పేరు మరియు చిరునామా, సెక్యూర్డ్ క్రెడిటార్: ది ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, తాడితోట బ్రాంచ్, రాజమండ్రి.

స్థిరాస్తుల వివరములు: తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, వార్డు నెం: 18, కొత్త వార్డు నెం: 20, మంగళవారపుపేట, టి.ఎస్. నెం: 421, డోర్ నెం: 18/94, సి.ఎస్. నెం: 35-18-5 లో ఉన్న గుణపర్తి వెంకటేశ్వరరావు మరియు గుణపర్తి దుర్గేష్ ల యొక్క ఆరు ఐటెములుగా సరిహద్దులు కలిగి ఉన్న పాత పెంకుటిల్లుకు సంబంధించిన రిజిస్టర్డ్ గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ దస్తావేజు నెం: 4942/2003, తేదీ 29-08-2003 యొక్క సమాన నిష్పత్తిలో తనఖా చేయబడిన ఆస్తి.

ఐటెమ్-1 పాత పెంకుటిల్లు : తూర్పు: ఈ ఆస్తి మరియు నీలపాల వెంకాయమ్మ ఆస్తి యొక్క ఉమ్మడి గోడ---28.6 అడుగులు, **దక్షిణం:** ఐటెమ్ నెం: 3 --- 10.0 అడుగులు, **పడమర:** ఈ ఆస్తి మరియు ఎమ్. గంగా బాయి ఆస్తి యొక్క ఉమ్మడి గోడ --- 28.6 అడుగులు, **ఉత్తరం:** ఈ ఆస్తి మరియు నాగుల బాపనమ్మ ఆస్తి మధ్య ఉన్న ఉమ్మడి సందు --- 10.0 అడుగులు.

పై సరిహద్దుల లోపల 31.66 చదరపు గజాలు లేదా 26.47 చదరపు మీటర్ల స్థలం.

ఐటెమ్-2 పెంకుటిల్లు : తూర్పు : ఈ ఆస్తి మరియు జగుల దానమ్మ ఆస్తి యొక్క ఉమ్మడి గోడ --- 18.0 అడుగులు, **దక్షిణం :** ఐటెమ్ నెం: 6 --- 10.9 అడుగులు, **పడమర :** ఎమ్.గంగా బాయి ఆస్తి--- 18.0 అడుగులు, **ఉత్తరం:** ఐటెమ్ నెం: 3---10.9 అడుగులు పై సరిహద్దుల లోపల 21.5 చదరపు గజాలు లేదా 17.97 చదరపు మీటర్ల స్థలం.

ఐటెమ్-3 ఉమ్మడి వరండా : తూర్పు : ఐటెమ్ నెం: 4--- 4.0 అడుగులు, **దక్షిణం:** ఐటెమ్ నెం: 2 లో కొంత భాగం మరియు జగుల దానమ్మ ఆస్తిలో కొంత భాగం --- 21.6 అడుగులు, **పడమర:** ఎమ్. గంగా బాయి ఆస్తి --- 4.0 అడుగులు, **ఉత్తరం:** ఐటెమ్ నెం: 2 లో కొంత భాగం మరియు నీలపాల వెంకాయమ్మ ఆస్తిలో కొంత భాగం --- 21.6 అడుగులు.

పై సరిహద్దుల లోపల 9.55 చదరపు గజాలు లేదా 7.97 చదరపు మీటర్ల స్థలం.

ఐటెమ్-4 ఉమ్మడి సందు : తూర్పు : వుప్పల ప్రజలు ఆస్తి---59.0 అడుగులు, **దక్షిణం:** ఐటెమ్ నెం: 5 యొక్క దారి --- 3.0 అడుగులు, **పడమర :** జగుల దానమ్మ ఆస్తిలో కొంత భాగం, ఐటెమ్ నెం: 3 లో కొంత భాగం మరియు నీలపాల వెంకాయమ్మ ఆస్తిలో కొంత భాగం --- 59.0 అడుగులు, **ఉత్తరం :** నాగుల వారి ఆస్తిలో కొంత భాగం మరియు ఈ ఆస్తి యొక్క ఉమ్మడి హక్కులో కొంత భాగం --- 3.0 అడుగులు.

పై సరిహద్దుల లోపల 19.66 చదరపు గజాలు లేదా 16.44 చదరపు మీటర్ల స్థలం.

ఐటెమ్-5 మరుగుదొడ్ల దారి : తూర్పు : ఐటెమ్ నెం: 4---2.0 అడుగులు, **దక్షిణం:** రామానుజం కూటం యొక్క ఆస్తి గోడ --- 11.6 అడుగులు, **పడమర:** ఐటెమ్ నెం: 6--- 2.0 అడుగులు, **ఉత్తరం:** జగుల దానమ్మ ఆస్తి --- 11.6 అడుగులు.

పై సరిహద్దుల లోపల 2.55 చదరపు గజాలు లేదా 2.13 చదరపు మీటర్ల స్థలం.

ఐటెమ్-6 మరుగుదొడ్లు : తూర్పు : ఐటెమ్-5 లో కొంత భాగం మరియు జగుల దానమ్మ యొక్క మరుగుదొడ్లలో కొంత భాగం --- 7.0 అడుగులుదక్షిణం: రామానుజం కూటం యొక్క ఆస్తి గోడ---8.11 అడుగులు, **పడమర:** ఎమ్. గంగా భవాని ఆస్తి---7.0 అడుగులు, **ఉత్తరం:** ఐటెమ్ నెం: 2 --- 8.11 అడుగులు.

పై సరిహద్దుల లోపల 6.93 చదరపు గజాలు లేదా 5.79 చదరపు మీటర్ల స్థలం. మొత్తం ఆస్తి సారాంశం : ఐటెమ్ నెం: 1 నుండి 6 లలో, ఐటెమ్-1 మరియు 2 లపై సంపూర్ణ యాజమాన్య హక్కులు కలిగి ఉండి, మరియు ఐటెమ్-3 నుండి 6 లలో సగం అవిభాజ్య ఉమ్మడి హక్కు కలిగిన 19.344 చదరపు గజాల విస్తీర్ణంతో కలిపి, మొత్తం అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో కూడిన 72.50 చదరపు గజాలు లేదా 60.61 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం.

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసిన మేరకు ఎన్‌కంబరెన్స్‌ల వివరములు : -- ఏమి లేవు--

రిజర్వు ధర : రూ.14,88,000/- ఇ.ఎం.డి. (బయానా) : రూ.1,48,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

మొబైల్ నంబర్‌లలో సంప్రదించవలసిన వ్యక్తులు : 1) శ్రీ కొత్తపల్లి భాస్కర రామకృష్ణ, తండ్రి : శ్రీ లక్ష్మి నరసింహమూర్తి, అధీకృత అధికారి, ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ : తాడితోట, రాజమండ్రి. మొబైల్ నంబర్ : 93465 31529, 2) శ్రీ టి.వేణుగోపాలరావు (అసోసియేట్, మెస్సర్స్ సూర్యాన్స్ అసోసియేట్స్, బ్యాంక్ ఆమోదించిన రిజల్యూషన్ ఏజెంట్లు), మొబైల్ : 70753 35636.

జె.యన్.రోడ్ బ్రాంచ్, డి.నెం.79-4-1/2, తిలక్ రోడ్, జె.యన్.రోడ్, రాజమండ్రి, ఫోన్ నెం. : 0883-2466084

ఋణగ్రహీత పేరు : శ్రీ రొక్కం వెంకటరమణ, తండ్రి : లక్ష్మణరావు గారు

ఋణగ్రహీత యొక్క చట్టరీత్యా వారసుల పేర్లు మరియు చిరునామా : 1) (శ్రీమతి రొక్కం పార్వతి, (కుటుంబ సభ్యుల స్టేట్‌మెంట్ ప్రకారం చట్టపరమైన వారసులు మరియు సహా-ఋణగ్రహీత), భర్త : రొక్కం వెంకట రమణ, 2) (శ్రీ రొక్కం రాజబాబు, (కుటుంబ సభ్యుల స్టేట్‌మెంట్ ప్రకారం చట్టపరమైన వారసులు), తండ్రి : రొక్కం వెంకట రమణ, 3) (శ్రీమతి యెర్నాగుల లక్ష్మి, (కుటుంబ సభ్యుల స్టేట్‌మెంట్ ప్రకారం చట్టపరమైన వారసులు), తండ్రి : రొక్కం వెంకట రమణ, 4) (శ్రీమతి యెర్నాగుల దివ్య భారతి, (కుటుంబ సభ్యుల స్టేట్‌మెంట్ ప్రకారం చట్టపరమైన వారసులు), తండ్రి : రొక్కం వెంకట రమణ

బకాయి మొత్తం : ADVIMMOV LOAN A/C No: 32 కు చెంది **తేది.30.04.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.8,55,717/- (అక్షరాల ఎనిమిది లక్షల యాభై ఐదు వేల ఏడు వందల పదిహేడు రూపాయలు మాత్రమే)** మరియు **తేది.01.05.2025** నుండి జమకూడు తదుపరి వడ్డీ+ ఇతర ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.

బ్రాంచ్ పేరు మరియు చిరునామా, సెక్యూర్డ్ క్రెడిటార్: ది ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, జె.యన్.రోడ్ బ్రాంచ్, రాజమండ్రి.

స్థిరాస్తుల వివరములు: తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయం పరిధిలో, రాజమండ్రి రూరల్ ఏరియా, పిడింగొయ్యి పంచాయితీ ఏరియా, ఆర్.యస్.నెం.328 లోని 52 చ.గ.లు విస్తీర్ణం గల స్థలము మరియు అందలి తాటాకుల ఇల్లు అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.2311/1992, తేది.21-03-1992 ప్రకారం శ్రీ రొక్కం వెంకట రమణ, భర్త : లక్ష్మణరావు గారికి చెందినది సమాన నిష్పత్తిలో తనఖా చేయబడిన ఆస్తినకు **హద్దులు : తూర్పు :** 20 అడుగుల రోడ్డు - 23..0 అ॥లు, **దక్షిణం :** కె.మాధవరావు గారికి చెందిన ఆస్థి---20.0 అ.లు, **పడమర :** ఎమ్.రామారావు గారికి చెందిన ఆస్థి---23.0 అ.లు **ఉత్తరం :** యన్.నాగరాజు గారికి చెందిన ఆస్థి---20.06 అ.లు.

పైన పేర్కొన్న హద్దుల యందు మొత్తం విస్తీర్ణం 52 చ॥గ॥లు లేదా 43.47 చ॥మీ॥లులోని స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో కలదు.

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసిన మేరకు ఎన్‌కంబరెన్స్‌ల వివరములు : -- ఏమి లేవు--

రిజర్వు ధర : రూ.21,61,000/- ఇ.ఎం.డి. (బయానా) : రూ.2,16,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

మొబైల్ నంబర్‌లలో సంప్రదించవలసిన వ్యక్తులు : 1) శ్రీ పందిరి వీర వెంకట కుమార్, తండ్రి : వీరభద్రరావు, అధీకృత అధికారి, ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ : ఆర్యాపురం, రాజమండ్రి, మొబైల్ నంబర్: 96422 22929, 2) శ్రీ టి.వేణుగోపాలరావు (అసోసియేట్, మెస్సర్స్ సూర్యాన్స్ అసోసియేట్స్, బ్యాంక్ ఆమోదించిన రిజల్యూషన్ ఏజెంట్లు), మొబైల్ : 70753 35636.

బహిరంగ ఇ-వేలం సమయం మరియు స్థలం లేదా అమ్మకం పూర్తయిన సమయం తర్వాత ఏదైనా ఇతర పద్ధతిలో జరుపబడును

(1) బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం : ఆస్తుల దిగువ తెలుపబడినది, (2) పొడిగింపు : నిరంతర బిడ్డింగ్ ప్రక్రియ కొనసాగే వరకు (3) బిడ్ కరెన్సీ & యూనిట్ కొలత : ఇండియన్ రూపాయలలో ఉండును.

ఇ-వేలం తేది.09-12-2026 న ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 03.00 గం॥ వరకు నిర్వహించబడుతుంది. అపరిమితంగా (10 నిమిషాల పొడిగింపు)

ఇ.ఎం.డి. చెల్లింవలసిన తేది & సమయం : తేది.09-12-2026 న మధ్యాహ్నం 02.00 గంటల వరకు

ఆస్తి తనిఖీ కొరకు ఏదైనా బ్యాంక్ పని దినంలో తేది.30-11-2026 నుండి తేది.08-12-2026 వరకు

కార్యాలయ సమయాల్లో ముందస్తు సమాచారం మరియు పరస్పరం అంగీకరించిన సమయం మరియు తేదీతో సంప్రదించండి.

చెల్లింపు సమయం మరియు విధానం : విజయవంతమైన బిడ్డర్ ఇప్పటికే చెల్లించిన **EMD** (10%) ను సర్దుబాటు చేసిన తర్వాత, అమ్మకపు ధరలో 25% డిపాజిట్ చేయాలి, అంటే అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన తర్వాత వెంటనే, అదే రోజు లేదా తదుపరి పని దినం తర్వాత కాదు. అలా చేయకపోతే బిడ్డర్ డిపాజిట్ చేసిన ధనాన్ని జప్తు చేస్తారు. అమ్మకపు ధరలో మిగిలిన 75% సెక్యూర్డ్ ఆస్తి అమ్మకాన్ని నిర్ధారించిన 15వ రోజు లేదా అంతకు ముందు లేదా సెక్యూర్డ్ క్రెడిటార్ మరియు వేలం కొనుగోలుదారు మధ్య వేలం తేదీ నుండి మూడు నెలలకు మించకుండా వ్రాతపూర్వకంగా అంగీకరించబడిన పొడిగించిన వ్యవధిలో చెల్లించబడుతుంది.

విక్రయించబడే **స్థిరాస్తుల తనిఖీ తేది.30-11-2026 నుండి తేది.08-12-2026** వరకు కార్యాలయ సమయాల్లో ముందస్తు సమాచారం మరియు ఉద్దేశించిన బిడ్డర్లు ఆస్తులు మరియు వాటి వివరణ గురించి తమకు తామే తెలుసుకుని సంతృప్తి చెందాలి.

ఇతర నిబంధనలు : (ఎ) ఈ-వేలం బ్యాంక్ ఆమోదించిన సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ **SISL ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్** ద్వారా వారి వెబ్ పోర్టల్ **https://www.baanknet.com** లో నిర్వహించబడుతుంది. ఆసక్తిగల బిడ్డర్లు ఈ-వేలం వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్నారని మరియు **https://www.baanknet.com** లో అందించిన మార్గదర్శకాల ప్రకారం సర్వీస్ ప్రొవైడర్ సృష్టించిన వర్చువల్ వాలెట్‌లో ఇంటర్నెట్ డబ్బును డిపాజిట్ చేశారని నిర్ధారించుకోవాలి. **(బి)** లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను సృష్టించడం, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్ పత్రాలను సమర్పించడం, శిక్షణ/ప్రదర్శన, ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్-డింగ్‌లో నిబంధనలు & షరతులు మొదలైన వాటిలో సహాయం అవసరమైన ఆసక్తిగల బిడ్డర్లు **https://www.baanknet.com** వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. **(సి)** అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి **ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్,** సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ **(డి) http.www.aryapurambank.com** మరియు వెబ్‌సైట్ **https://www.baanknet.com** లో అందించిన లింక్‌ను చూడండి. & టోల్ ఫ్రీ నంబర్ : **+ 91 8291220220,** మెయిల్ ఐడి : **support.baanknet@psbaliaince.com.**

SARFAESI చట్టంలోని నిబంధన 8(6) క్రింద చట్టబద్ధమైన నోటీసు

పైన పేర్కొన్న తేదీన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కోసం వేలం నిర్వహించడం గురించి **SARFAESI** చట్టం 2002లోని నియమం 8(6) కింద పైన పేర్కొన్న ఋణం యొక్క ఋణగ్రహీతలు / హామీదారులకు ఈ ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది.

తేది: 04.11.2026, ప్రదేశం: రాజమండ్రి — సం/- అధీకృత అధికారి, ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్